మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



# ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

## జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ జీ వెంకటేశ్వర్లు

**వనపర్తి ప్రతినిధి డిసెంబరు 9 ప్రభాతవార్త :** ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ జీ వెంకటేశ్వర్లు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో జెడ్పి సీఈవో యాదయ్య ,ఆర్డీవో సుబ్రహ్మణ్యంలతో కలిసి ప్రజల నుంచి అదనపు కలెక్టర్ అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రజావాణి ద్వారా ఈ జిల్లాకు సంబంధించిన ప్రజావాణి ఫిర్యాదులు, జిల్లా ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. సోమవారం ప్రజావాణికి మొత్తం 41 ఫిర్యాదులు వచ్చినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ప్రజావాణిలో ఫిర్యాదులు స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జి వెంకటేశ్వర్లు

# స్థల ఆక్రమణపై చర్యలేవి..!

## మాజీ ఎంపీటీసీ జి.బలరాంరెడ్డి

**మక్తల్, డిసెంబరు 9 ప్రభాతవార్త:** నియోజకవర్గ కేంద్రమైన మక్తల్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో రోజురోజుకు ప్రభుత్వ స్థలాలు ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నప్పటికీ సంబంధిత మార్కెట్ యార్డ్ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడంలేదని, దీంతో ఆక్రమణదారులు ఆడిందే ఆట పాడిందే పాటగా వ్యవహారం కొనసాగుతుందని మాజీ ఎంపిటిసి జి.బలరాం రెడ్డి ఆరోపించారు. మక్తల్ మార్కెట్ యార్డులో ఓ వ్యాపారి మార్కెట్ యార్డ్ స్థలాన్ని ఆక్రమించి నిబంధనలకు విరుద్ధంగా చేపట్టిన నిర్మాణాన్ని సోమవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మార్కెట్ యార్డ్ అభివృద్ధితో పాటు రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని గతంలో వ్యాపా రులకు నామమాత్రపు రేటుతో ఒక్కొక్కరికి 400గజాల చొప్పున స్థలాన్ని కేటాయించడం జరిగిందన్నారు. అయితే ప్రస్తుతం ఓ వ్యాపారి 400 గజాల స్థలానికి బదులుగా ముందు వైపు దాదాపు 12ఫీట్ల స్థలాన్ని ఆక్రమించి నిర్మాణాన్ని కొనసాగిస్తున్నాడని ఆయన అన్నారు. ఈ విషయమై మార్కెట్ యార్డ్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ విషయమై సంబంధిత శాఖ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా మార్కెట్ యార్డులో కేటాయించిన దుకాణ సముదాయాలలో వ్యాపారులు తమ ఇష్టానుసారంగా ఇతర వ్యాపారాలను కొనసాగిస్తున్నారని, దీంతో రైతులు తమ పంటలను విక్రయించేందుకు ఇతర ప్రాంతాలకు తరలిస్తూ ఇబ్బందులు పడుతున్నారని ఆయన వాపోయారు.



మార్కెట్ యార్డును ఆక్రమించుకున్న దృశ్యం

# డాడీస్ రోడ్ క్యూఆర్‌పై అవగాహన

## పేట ఎమ్మెల్యే పర్ణికరెడ్డి

**కోయిల్‌కొండ, డిసెంబరు 9 ప్రభాతవార్త :** డాడీస్ రోడ్ క్యూ ఆర్ సదుపాయాల గురించి వాటి ప్రయోజనాల గురించి వాహనదారులు, సమాజంలోని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి సూచించారు. డాడీస్ రోడ్ క్యూఆర్ స్టిక్కర్లను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. నారాయణపేట జిల్లా ప్రాన్చే జార్ సి నారాయణ ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ డాడీస్ క్యూఆర్ స్టిక్కర్ వలన కలిగే ప్రయోజనాల గురించి వివరించారు. ఈ స్టిక్కర్ వలన వాహన ప్రమాద సమయాలలో తక్షణమే కుటుంబ సభ్యులకు సమాచారాన్ని అందించడం జరుగుతుందన్నారు. ప్రమాదంలో గాయపడిన వారికి రక్తం కోసం రక్తదాతలకు సందేశం పంపించడం జరుగుతుందన్నారు. వాహనాలకు సంబంధించిన లైసెన్స్ ఆర్ సి వంటి అమలు పత్రములు ఈ యాప్ నందు భద్రపరుచుకోవచ్చన్నారు. డాడీస్ యాప్‌తో వాహనదారుల భద్రతకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వై విద్యాసాగర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రవి నాయక్, గోపాల్ విట్టల్ తదితరులు పాల్గొన్నారు.



డాడీ స్టిక్కర్లు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

# ఫిర్యాదులు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి : అదనపు కలెక్టర్

**నారాయణపేట టౌన్, డిసెంబరు 9 ప్రభాతవార్త :** ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ బెన్ షాలం అన్నారు. సోమవారం ప్రజావాణి సమావేశ మందిరం లో ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుండి అదనపు కలెక్టర్ రెవిన్యూ బెన్ షాలం దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావాణి, ప్రజాదర్బార్‌కు సంబంధించిన దరఖాస్తులను నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. ఆయా శాఖల అధికారులు ఎప్పటికప్పుడు వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తూ పరిష్కరించాలని పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా మొత్తం 27 దరఖాస్తులను జిల్లా అదనపుకలెక్టర్ స్వీకరించారు.కొన్ని దరఖాస్తులను సంబంధిత అధికారులకు సమావేశ మందిరంలోనే అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రామచందర్, ఏవో జయసుధతో బాటు తదితరులు ఉన్నారు.



ఫిర్యాదులు స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్

# దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలి

## అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ

**గద్వాల, డిసెంబరు 9 ప్రభాతవార్త :** ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వచ్చిన దరఖాస్తులను సత్వరంగా పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మి నారాయణ అన్నారు. సోమవారం ఐ.డి.ఓ.సి సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా పలు సమస్యలతో వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల నుండి మొత్తం (42) దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని తెలిపారు. ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యతనిచ్చి క్షుణ్ణంగా పరిశీలించి, అర్జీదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు, ఇంచార్జ్ ఆర్.డి.ఓ. శ్రీనివాస రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ప్రజావాణి దరఖాస్తులను స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్ లు లక్ష్మి నారాయణ, నర్సింగరావు

# ప్రజారోగ్యమే ప్రభుత్వ ధ్యేయం

## అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

**కల్వకుర్తి, డిసెంబరు 9 ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజారోగ్యమే ప్రభుత్వ ధ్యేయంగా పనిచేస్తుందని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. సోమవారం కాంగ్రెస్ అగ్రనేత శ్రీమతి సోనియా గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రానికి నూతనంగా మంజూరైన 108 అంబులెన్స్ వాహనాన్ని రిబ్బన్ కట్ చేసి వాహనాన్ని నడిపి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు 108 అంబులెన్స్ అత్యవసర సమయంలో సంజీవినిలా సేవలందిస్తుందన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రారంభించిన అంబులెన్స్ సేవలను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మరింతగా విస్తరిస్తుందని, ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందన్నారు. బీసీ సంక్షేమ నిధి నుండి మండల కేంద్రానికి 66 మందికి కాటమయ్య కిట్టులు మంజూరయ్యాయని అన్నారు. ప్రస్తుతానికి చారకొండ 43 తుర్కలపల్లి గ్రామానికి 23 కాటమయ్య కిట్లు పంపిణీ చేస్తున్నామని కాటమయ్య కిట్లు గీత కార్మికుల పట్ల రక్షణ కవచంలా పని చేస్తాయని పేర్కొన్నారు. ప్రభుత్వం గీతా కార్మికులకు ప్రోత్సాహకాన్ని అందించి, అండగా ఉంటుందన్నారు. పూర్తిస్థాయిలో ఏకకాలంలో రెండు లక్షల లోపు రుణమాఫీ చేసిన ఘనత ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డికి సాధ్యమైందన్నారు. ఇంకా కొంతమంది రైతులకు సాంకేతిక కారణాలవల్ల రుణమాఫీ రాలేదని, తమ దృష్టికి వచ్చిందని సత్వరమే సమస్యను పరిష్కరించి రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చారు. మండల ప్రజలు 108 ఉచిత సేవా వాహనాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో పది సంవత్సరాల అభివృద్ధి కుంటుపట్టిందని, కాంగ్రెస్ ఏర్పడ్డ పది నెలల్లో హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చిందన్నారు. ప్రభుత్వ అధికారులు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరించాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బలరాం, మాజీ ఎంపీటీసీ లక్ష్మణ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గుండె వెంకటయ్య గౌడ్, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నాయిని జైపాల్, తాసిల్దార్ సునీత, కల్వకుర్తి ఎక్సైజ్ వెంకటరెడ్డి, డిఎంహెచ్ వో, డి ఈ ,మండలాధికారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే




అంబులెన్స్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

# ఓర్వలేకే బిఆర్ఎస్, బిజేపీల విమర్శలు

- గత ప్రభుత్వంలో 33% కూడా పాలమూరు ప్రాజెక్టు పనులు చేయలే
- ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ దేశంలో ఏ ప్రభుత్వం చేయలే
- టీపీసీసీ అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబరు 9 ప్రభాతవార్త :** ప్రజల ఆకాంక్ష మేరకు సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలో ప్రజాపాలన కొనసాగుతున్నదని టీపీసీసీ అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలు నమ్మకంతో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారని, ఏడాది పాలన పూర్తయిన సందర్భంగా ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతున్నాం. ఏడాది పాలనపై ప్రజలు సంబరాలు చేసుకుంటుంటే బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు విషాన్ని చిమ్ముతున్నాయని ఆరోపించారు. ఓర్వలేకనే ఈ పార్టీలు కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని దుయ్యబట్టారు. ఈ ఏడాది సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం 160 సంక్షేమ పథకాలతో ప్రజలకు అందుబాటులో ఉందన్నారు. ప్రభుత్వం వచ్చిన 10 నెలల్లో 53,132 ఉద్యోగాలు భర్తీ చేసి వారి కుటుంబాల్లో వెలుగులు నింపినట్లు తెలిపారు. జిల్లాకు ఒక ఏడాదిలోనే అభివృద్ధి కోసం రూ.15వేల కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం 30 శాతం కూడా పనులు చేయని పాలమూరురంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టును పూర్తి చేయడం కోసం సీఎం రేవంత్ రెడ్డి నిధులు – మిగతా4లో..




మాట్లాడుతున్న గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి

# అసెంబ్లీ సమావేశాల్లోపు సర్పంచుల బిల్లులు చెల్లించాలి

- టిజిగా పేరు మార్చేందుకు రూ.2700 కోట్లు..
- రూ1300 కోట్లు కేటాయిస్తే సర్పంచుల సమస్యలకు పరిష్కారం
- రాష్ట్ర సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి ప్రణీల్ చందర్

**జడ్చర్ల, డిసెంబరు9 ప్రభాతవార్త:** ప్రస్తుత అసెంబ్లీ సమావేశాలు ముగిసేలోపు సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించకపోతే రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని రాష్ట్ర సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి ప్రణీల్ చందర్ డిమాండ్ చేశారు. సర్పంచుల సంఘం పిలుపుమేరకు సోమవారం చేపట్టిన ఛలో అసెంబ్లీ కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్ తరలుతున్న సర్పంచ్‌లను జడ్చర్ల పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ప్రణీల్ చందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 2019, 2024 కాలవ్యవధిలో సర్పంచులుగా కొనసాగి రాష్ట్రవ్యాప్తంగా బిల్లులు అందని సర్పంచులు నేడు ఛలో అసెంబ్లీ కార్యక్రమం పిలుపునిచ్చి మంత్రులకు ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు ఇవ్వాలి అనే కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. తనతోపాటు ఇతరసర్పంచులను జడ్చర్లలో ఉదయం 6గంటలకు సమయంలో అక్రమంగా అరెస్టుచేసి జడ్చర్ల పోలీస్‌స్టేషన్కు తరలించడం జరిగిందని, రాష్ట్ర ప్రభుత్వం కక్ష సాధింపులు చేస్తున్నదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం టిఎస్‌ను టిజిగా మార్చడానికి రూ.2700కోట్లు ఖర్చు చేయడం జరిగిందనీ కేవలం రూ.1300కోట్లు ఉన్న సర్పంచుల – మిగతా4లో..



పోలీస్ స్టేషన్లో ప్రనిల్ చందర్, సర్పంచులు

# ఫిర్యాదులు ఎప్పటికప్పుడే పరిష్కరించాలి

- మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేంద్ర బోయి
- ప్రజావాణికి 68 వినతులు
- ధాన్యం చెల్లింపులు పూర్తి చేయాలి: కలెక్టర్ ఆదేశం



వినతులు స్వీకరిస్తున్న ఎస్పీ విజయేంద్ర బోయి

**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబరు9 ప్రభాతవార్త:** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 68 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లాకలెక్టర్‌తో పాట్లు అదనపు కలెక్టర్‌తో పాటు అదనపు కలెక్టర్లు శివేంద్ర ప్రతాప్, మోహన్‌రావులకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్ల పై సమీ క్షజిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్ళ పై జిల్లా కలెక్టర్ సమీక్షించారు. జిల్లాలో ఐకెపి, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు ఏర్పాటు చేసిన కొనుగోలు చేసిన ధాన్యం, చెల్లింపులు గురించి సంబంధిత శాఖ అధికారులతో సమీక్షించి సూచనలు చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుండి కొనుగోలు చేసిన వెంటనే వారి వివరాలు ఆన్లైన్ లో ట్యాబ్ ఎంట్రీ త్వరగా పూర్తి చేయాలని, కొనుగోలు చేసిన ధాన్యం కు చెల్లింపులు త్వరగా చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి. ఓ నర్సింహులు, జిల్లా సహకార అధికారి శంకరా చారి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పోలీసు సేవలను వినియోగించుకోవాలి

- ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలు పరిష్కరించాలి మహబూబ్‌నగర్ ఎస్పీ జానకి
- ఎస్పీ కార్యాలయ ప్రజావాణిలో వినతుల స్వీకరణ

**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబరు9 ప్రభాతవార్త:** ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఎస్పీ డి.జానకి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 12 ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించారు. వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత ఎస్ఐ, సిఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని ఆదేశించారు. ప్రజలు నిర్భయంగా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్చందంగా పోలీసు సేవల్ని వినియోగించుకోవాలని సూచించారు. సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని తెలియజేశారు.



ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఎస్పీ జానకి

# గ్రూప్ 2 పరీక్షను అత్యంత పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లా వ్యాప్తంగా 32 పరీక్ష కేంద్రాల ఏర్పాటు
- జిల్లా అదనపు కలెక్టర్ దేవ సహాయం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబరు 9 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్లోని అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో అదనపు కలెక్టర్ దేవ సహాయం గ్రూప్-2 పరీక్ష నిర్వహణకు సంబంధించి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులతో – మిగతా4లో..




మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్

# ఇలవేల్పు దైవం చిన్నరాజమూర్ ఆంజనేయస్వామి

- 13 నుండి బ్రహ్మోత్సవాలు ప్రారంభం
- 15న రాత్రి రథోత్సవం
- దేవస్థానానికి 400 ఏళ్ళ చరిత్ర
- జిల్లానుండేగాక ఇతర రాష్ట్రాలనుండి తరలిరానున్న భక్తులు

**"దేవరకద్ర, డిసెంబరు 9 ప్రభాతవార్త:** జిల్లాలోని పేరెన్నికగన్న దేవరకద్ర మండలంలోని చిన్నరాజమూర్ శ్రీ ఆంజనేయస్వామిని భక్తులు తమ ఇలవేల్పుదైవంగా కొలుస్తారు. కోరిన కోర్కెలు తీర్చే దైవంగా కొలుస్తారు. అంతటి విశిష్టత గల స్వామి వారి బ్రహ్మోత్సవాలు ఈ నెల 13 నుండి 17వ తేది వరకు జరుగనున్నాయి. ఉత్సవాలలోని ప్రధానఘట్టమైన స్వామి వారి రథోత్సవాన్ని ఈ నెల 15న నిర్వహించనున్నారు. ప్రతి ఏడాది స్వామి వారి బ్రహ్మోత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహిస్తారు. అందులో భాగంగానే ఈ ఏడాది కూడ స్వామి వారి బ్రహ్మోత్సవాలకు దేవస్థానం వ్యవస్థాపక వంశీయులు, సంబందిత అధికారులు, గ్రామస్థులు, నిర్వహకులు అన్ని ఏర్పాట్లుచేశారు. ఈఉత్సవాలకు జిల్లానుండేగాక ఇతర రాష్ట్రాలనుండి భక్తులు స్వామిదర్శనానికి చిన్నరాజమూర్‌కు అధికసంఖ్యలో తరలివస్తారు.



చిన్నరాజమూర్‌లోని ఆంజనేయస్వామి దేవస్థానం

**దేవస్థానానికి 400 ఏళ్ళ చరిత్ర..**

దేవరకద్ర మండలంలోని చిన్నరాజమూర్ శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానానికి కొన్ని వందల ఏళ్ళ చరిత్ర ఉన్నట్లు శాసనాల ద్వార తెలుస్తుంది. దాదాపు 400 ఏళ్ళ క్రితం వడ్డేపల్లి మండలం రాజోళి గ్రామశివారులో తుంగభద్ర నదితీరంలో వ్యాసరాయులచే ఆంజనేయస్వామి ప్రతిష్టబడినట్లు శాసనం తెలుపుతుంది. కాలక్రమంలో భాగంగా విగ్రహం భూస్థాపితం కావడంతో కొన్ని సంవత్సరాల క్రితం ఒక రైతు తన పొలాన్ని దున్నుతుండగా నాగలికి కొన్ని విగ్రహాలు తగిలాయి. అదే రోజు రాత్రి ఆ రైతుకు కలలో ఆంజనేయస్వామి కలిపించి ఎడ్లబండిపై తన విగ్రహాన్ని ఉంచి ఉత్తరదిశగా ప్రయాణించు..ఎక్కడ బండి విరుసు విరుగుతుందో అక్కడ ఆ ప్రదేశంలో తన వి గ్రహాన్ని ప్రతిష్టించమని చెప్పి అదృశ్యమయ్యాడు. అట్టి స్వప్న వృత్తాంతం ప్రకారం ఆ రైతు యధావిధిగా ఎడ్లబండిపై తీసుకొని వస్తుండగా ఇప్పటి చిన్నరాజమూర్ గ్రామశివారులో కోయిల్‌సాగర్ వాగు పక్కన బండి విరుసు విరిగింది. అయితే అదే స్థలంలో ఆంజనేయస్వామి విగ్రహాన్ని శాస్త్రోక్త ప్రకారం యజ్ఞంలు, హోమాలు చేసి ప్రధాన అర్చకుల పూర్వికులచే జీర్ణోద్ధారణ చేయడం జరిగింది. అప్పటి నుండి ఇప్పటి వరకు ఆరైతు వంశకుటుంబీకులు వచ్చి ఆంజనేయస్వామిని దర్శించుకొని వెళ్తారు. ఎందరోభక్తులు ఆంజనేయస్వామిని తమ ఇప్పటికి తమ ఆరాధ్యదైవంగా కొలుస్తారు. ఆలయ సన్నిధిలో కేశఖండనం, ఉపనయనాలు, వివాహాలు, వ్రతములు, అభిషేకాలు చేసుకొంటారు. అంతేగాకుండా స్వామి దర్శనానికి ఇతర రాష్ట్రాల నుండి కూడ భక్తులు వస్తుంటారు. దాతలు, ప్రభుత్వాల తోడ్పాటుతో పాటు భక్తుల సహకారంతో దేవస్థానం – మిగతా4లో..

## ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించండి

**ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**

**వనపర్తి క్రైమ్ డిసెంబరు9 ప్రభాతవార్త:** ప్రజావాణి సమస్యలను త్వరితగతిన పరి ష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులకు సూచిం చారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం లో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 16మంది ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారంకోసం సంబంధిత స్టేషన్‌ల యొక్క ఎస్సైలకు సిఐలకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్యస్థితిని,పరిష్కారానికి సూ చనలు చేశారు.ప్రజలు నిర్భయంగా, మూడోవ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాం టి,పైరవీలులేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ,వారి సమస్యలు చట్టప్రకారం పరిష్కరించుకొనేల,పోలీసులు ప్రజల కు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పనిచేస్తుందని జిల్లాఎస్పీ తెలియజేశారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమంద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నామని తెలిపారు.


ఫిర్యాదుదారులతో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ

## ప్రభుత్వ ఉద్యోగానికి ఎంపికైన వారికి సన్మానం

**ఉప్పునుంతల, డిసెంబరు 9 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఉప్పునుంతల గ్రామంలోని బిసి తూర్పు కాలనీ కి చెందిన వారు ప్రభుత్వ ఉద్యోగం రావడంతో ఆ కాలనీ వాసులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. బిసి కాలనీకి చెందిన తిక్కల నాగరాజు గత నెల నిర్వహించిన గ్రూప్4 లో పరీక్ష రాసి ర్యాంక్ సాధించి జూనియర్ అసిస్టెంట్ ఇన్ కమీషనర్ ఆఫ్ సివిల్ సప్లై ఉద్యోగం సాధించారు. అదేవిధంగా అదే కాలానికి చెందిన శానమోని వెంకటేష్ ఇటీవల వెలువడిన డిఎస్సీ లో ఎస్‌జిటి ఉద్యోగం సాధించారు. దీంతో కాలనీవాసులు సోమవారం ఇరువురిని శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో కదిరే జంగయ్య, తిక్కల బాల్ రాం,బోయ రాంబాబు,మెడమోని శ్రీను,బోయ తిరు పతయ్య, గున్నమోని ఎల్లయ్య, అంతటి శేఖర్ గౌడ్,మేడమోని భాస్కర్, అంతటి తిరుపతయ్య, మెడమోని రాముడు, చిన్న జంగయ్య, మెడలోని నివాస్, మెడమోని బాలకృష్ణ,వందరి శివ,మెడ మోని లింగం, శివ, కాలనీ వాసులు పాల్గొన్నారు.


వారిని సన్మానిస్తున్న కాలనీవాసులు

## గోడ పత్రిక విడుదల

**ఉప్పునుంతల,డిసెంబరు 9 ప్రభాతవార్త:** లౌకిక ప్రజాస్వామిక జీవన సంస్కృతి సాహిత్యం తొలి రాష్ట్ర మహాసభ విజయ వంతం చేయాలని సోమవారం అచ్చంపేట పట్టణంలో అమరవీరుల స్మారక స్థూపం వద్ద గోడ పత్రికను విడుదల చేశారు. ఈ నెల 14 న ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో క్రౌన్ ఫంక్షన్ హాల్ (పాత యం.వి.ఎస్ కాలేజీ) దగ్గర న్యూ టౌన్ మహబూబ్‌నగర్ లౌకికప్రజాస్వామిక జీవన సంస్కృతిసాహిత్యం రాష్ట్ర తొలిమహాసభను విజయ వంతం చేయాలని కోరారు.ఈ గోడపత్రిక విడుదలచేసిన వారిలో సామాజిక రాష్ట్ర కమిటీ సభ్యులు గుడిపల్లి నిరంజన్,పాలమూరు అధ్యయనవేదిక ఎం.రాఘవ చారి,టిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కా రామస్వామి, కె ఎన్ పిఎస్ నాగర్‌కర్నూల్ జిల్లా కన్వీనర్ మద్దు నూరి లక్ష్మి నారాయణ, టిపిఎఫ్ రాష్ట్రకమిటీ సభ్యులు అంబయ్య,బాలయ్య, గాజుల లక్ష్మీ నారాయణ,పివి నారాయణ, ఎంఆర్ పిఎస్ జిల్లా అధ్యక్షుడు ఖాసింతో పాటు పలువురు వక్తలు పాల్గొన్నారు.


గోడ పత్రికను విడుదల చేస్తున్న దృశ్యం

## పదోన్నతి ద్వార బాధ్యత మరింత పెరుగుతుంది

**పదోన్నతి పొందిన క్లూస్ టీం, ఎస్సైని అభినందించిన జిల్లా ఎస్పీ**

**వనపర్తి క్రైమ్ డిసెంబరు9 ప్రభాతవార్త :** పదోన్నతి ద్వారా బాధ్యత మరింత పెరుగుతుందని, ప్రజలకు సమర్ధవంతంగా సేవ లందించడం ద్వారా పోలీసుశాఖ గౌరవం పెరిగేలా పని చేయాలని జిల్లా రావుల గిరిధర్ అన్నారు. వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో క్లూస్ టీం, ఏ ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న కె.రవిసాగర్ ఎస్సైగా పదోన్నతి పొందినందున సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ రెండు స్టార్లను అలంకరించి శుభాకాంక్షలు తెలిపారు. లభించిన పదోన్నతిని మరింత సమర్థవంతంగా విధులు నిర్వహించి క్లూస్ టీం నేరం జరిగిన ప్రదేశంలో ఆధారాలను సేకరించి,నేర దర్యాప్తులో వివరాలను సేకరించే నూతన సాంకేతిక టెక్నాలజీతో డి.ఎన్.ఎ.శాంపిల్ కలెక్షన్‌కిట్, బాడీ ఫ్లూయిడ్ కలెక్షన్ రక్తం, టూల్ కిట్, ఎల్.ఈ.డీ. సెర్చ్ లైట్, గ్యాస్ డిటెక్టర్,నేర ఆధారాలను భద్ర పరచి ఫోరెన్సిక్ సేఫ్ డ్రాయింగ్ క్యాబినెట్ వాటిని నేర దర్యాప్తులో సాంకేతిక పరిజ్ఞానం ద్వారా నేర దర్యాప్తులో ఖచ్చితమైన ఫలితాలను సాధించి పోలీస్‌శాఖ గౌరవాన్ని మరింత పెంచేలా విధి నిర్వహణ చేయాలని ఎస్పీ. సూచించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పి, వెంకటేశ్వరావు, డిసిఆర్, డిఎస్పీ, ఉమామహేశ్వరావు, వనపర్తి సీఐ కృష్ణ, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నరేష్, సిసిఎస్ ఇన్స్పెక్టర్, రవిపాలు, తదితరులు ఉన్నారు.


క్లూస్ టీం ఎస్సైని రెండు స్టార్లతో అలంకరిస్తున్న ఎస్. పి

## చెక్కులు పంపిణీ చేసిన మున్సిపల్ చైర్ పర్సన్

**ఆత్మకూరు డిసెంబరు 9 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహిస్తున్నటువంటి ప్రజాపాలన విజయోత్సవాల కార్యక్రమంలో భాగంగా సోమవారం రోజు మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మహిళా సం ఘాలకు మున్సిపల్ చైర్ పర్సన్ గాయత్రీ రవి కుమార్ యాదవ్ మున్సిపల్ కమిషనర్ శశిధర్ లో మహిళా సంఘాలకు చెక్కుల ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లా డుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తు న్నటువంటి ప్రజాపాలన విజయోత్సవాలను ఆత్మకూరు పట్టణంలో దిగ్విజయంగా పూర్తి చేసుకు న్నామని అందులో భాగంగానే మహిళా సంఘా లకు చేయూతనిచ్చే కార్యక్రమంలో భాగంగా చెక్కులను పంపిణీ చేసినట్లుగా ఆమె తెలిపారు. అంతకుముందుగా మున్సిపల్ కార్మికులకు మున్సిపల్ కార్యాలయ ఆవరణలో వైద్య పరీక్షలు నిర్వహించారు. దాదాపు 40 మంది మున్సిపల్ కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించడం తరం మెడికల్ కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి ,కౌన్సిలర్లు యాదమ్మ ,అశ్విని ,కుమార్ ,తబస్సుం బేగం ,తదితరులతో పాటుగా మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


చెక్కులను పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్

## భక్తిశ్రద్ధలతో మృత్యుంజయ సహిత దేవయజ్ఞం

**జడ్చర్ల డిసెంబరు 9 ప్రభాతవార్త :** జడ్చర్ల మండలం కిష్టంపల్లి గ్రామంలో జడ్చర్ల ఆర్యసమాజం ఆధ్వర్యంలో లక్ష్మిసూక్త, మృత్యుంజయ సహిత దేవ యజ్ఞం నిర్వహించారు. ఈ సందర్భంగా కన్నులపండ వగా జరిగిన కార్యక్రమంలో యజ్ఞ కుండాలలో మంది యజ్ఞం బొడ్ల విజయకుమార్, సభ్యులు గుబ్బ నర్సింలు, బక్క రాజు, బీచని లవకుమార్, చెరుకుల రాజు, కస్తూరి నాగరాజు, ఊర్కొండ సుధాకర్, ధారా రామ్‌కుమార్ వేద మంత్రొచ్చా ఉత్సవాలతో యజ్ఞం ఘనంగా నిర్వహించారు. ఆధ్యాత్మికవేత్త ఉమ్మెంతల మహేశ్వర్ మాట్లాడుతూ హిందూ ధర్మాన్ని సనాతన ధర్మాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిది అలాగే భగవద్గీత జయంతి పురస్కరించుకొని భగవద్గీత అందరూ చదవాలని పిలుపునిచ్చారు. విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షుడు జైపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లో మన సంస్కృతిని సంప్రదాయాలను గౌరవిస్తున్నాయన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ చిలుకూరు సురేష్, లావణ్య, రవీంద్రచారి, వంశీ, సంస్కార భారతి సభ్యుడు గోనెల రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.


యజ్ఞంలో పాల్గొన్న భక్తులు

# ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు


కేక్ కట్ చేసి సంబరాలు చేసుకుంటున్న కాంగ్రెస్ నాయకులు


ఆత్మకూర్ ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో


కొత్తకోటలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

**మహబూబ్‌నగర్, డిసెంబరు 9 ప్రభాతవార్త :** మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలోని సోమవారం ఏఐసీసీ అగ్రనాయకురాలు సోనియాగాంధీ జన్మదిన వేడుకలను జరుపుకొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ బెక్కరి అనిత, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ తదితరులు కేక్ కట్ చేసి అందరికి పంచి పెట్టారు. ఈ సందర్బంగా పలువురు నాయకులు మాట్లాడుతూ సోనియాగాంధీ వల్లనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేయవద్దని ఎన్నో ఒత్తిళ్ళు వచ్చినా చెప్పిన మాట నిలబెట్టుకోవడమే ఏకైక లక్ష్యంగా సోనియాగాంధీ తెలంగాణను ఇచ్చారని అన్నారు. త్యాగాల కుటుంబం నుంచి వచ్చిన సోనియాగాంధీ పదవులను తృణప్రాయంగా భావించిన మహా నాయకురాలని అన్నారు. రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి పనిచేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి, నాయకులు చంద్రకుమార్ గౌడ్, ఎన్ పి.వెంకటేష్, సీజే బెనహర్, సిరాజ్ ఖాద్రీ, సాయిబాబా, ఫయాజ్, మహ్మద్ అవేజ్, పీర్ సాధిక్, గంజి అంజనేయులు, బండి మల్లేష్, గులాం జహిర్ తదితరులు పాల్గొన్నారు.

**ఆత్మకూరు డిసెంబరు 9 ప్రభాతవార్త :** మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలో సోమవారం రోజు తెలంగాణ వరప్రదాయని సోనియాగాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. సోనియాగాంధీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో కేక్ కట్ చేసిన అనంతరం ఆసుపత్రిలో రోగులకు పాలు బ్రెడ్లతో పాటుగా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ 60 సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయకుండా పలువురు వంచనకు గురిచేసినప్పటికీ ధైర్యసహసాలతో సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసి తెలంగాణ ప్రజల గుండెల్లో దేవతగా నిలిచారని వారు కొనియాడారు. మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని కెసిఆర్ ప్రభుత్వ హయాంలో అప్పుల కుప్పగా మార్చి తెలంగాణ రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారని వారు తీవ్రస్థాయిలో ఆరోపించారు. తెలంగాణ పునర్నిర్మాణంలో భాగంగా ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలతో పాటుగా పలు సంక్షేమ పథకాలను అభివృద్ధి పథకాలను నిరాఘాటంగా కొనసాగించేందుకు ప్రజలు తమ సంపూర్ణ మద్దతు తెలపాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరమేష్ మాజీ మండల అధ్యక్షులు రహమతుల్లా మఖ్తల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తులసి రాజు యాదవ్ ఆత్మకూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నల్లగొండ శ్రీనివాసులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు రామలక్ష్మారెడ్డి ,మహేశ్వర్ రెడ్డి ,గణేష్ లక్ష్మీకాంత్ రెడ్డి ,వెంకటన్న ,మొగిలి ,గంగాధర్ గౌడ్ ,తదితరులతో పాటుగా పలువురు నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**కొత్తకోట డిసెంబరు 9 ప్రభాతవార్త :** కొత్తకోట పట్టణ కేంద్రంలో సోమవారం కాంగ్రెస్ జాతీయ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ జన్మదిన వేడుకలు దేవరకద్ర శాసనసభ్యులు జి మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ముందుగా కేక్ కట్ చేసి సంబురాలు చేసుకున్నారు. అనంతరం ప్రత్యేక తెలంగాణ రాష్టాన్ని ఇచ్చింది సోనియాగాంధీ అని ఆమె సేవలను పలువురు నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బిచపల్లి యాదవ్, కొత్తకోట కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు మేస్త్రి శ్రీను, జిల్లా నాయకులు బోయజ్, కృష్ణారెడ్డి, కిసాన్ సెల్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, సి డి సి చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి, మండల నాయకులు సలీం, శేఖర్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు మిషేక్, మాజీ జడ్పీటీసీ పిజే బాబు, కొత్తకోట మైనార్టీ టౌన్ అధ్యక్షులు ఏజాజ్ అలి, సుభాష్,బీసీ సెల్ అధ్యక్షులు శ్రీను, ఎస్సి సెల్ అధ్యక్షులు రాజు, సీనియర్ నాయకులు రవి రెడ్డి, ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి, వనపర్తి కృష్ణారెడ్డి, లతీఫ్, ప్రసాద్, పెంటన్న, సాయిలు యాదవ్,మాసన్న, తయ్యబ్, ముజీబ్, నరేంద్ర సాగర్, దేవరకద్ర ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులు ముస్తఫా, యూత్ అధ్యక్షులు నవీన్ రెడ్డి, యూత్ జర్నల్ సెక్రెటరీ అజహర్ అలి, ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షులు దిలీప్ రెడ్డి, శ్యామ్, ఖేసర్, శ్రీకాంత్, నాజీమ్, బాలరాజు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

**ఉప్పునుంతల, డిసెంబరు 9 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధి జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రమైన ఉప్పునుంతల పోచమ్మ చౌరస్తాలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.అనంతరం స్వీట్లు పంచుకొని ఆలింగనం చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో వెల్టూర్ మాజీ సర్పంచ్ గున్నమోని లింగ మయ్య యాదవ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు చింతగాల శ్రీనివాసులు, శ్రీ ఉమామహేశ్వర దేవస్థాన కమిటీ బొల్లె లక్ష్మయ్య, సింగిల్ విండో డైరెక్టర్ ఆలూరి శ్రీనివాసులు, పాతుకుల రామచంద్రయ్య, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు వెల్టూరి రేణయ్య, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మెడమోని భాస్కర్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెల్టూరి భాస్కర్, అంతటి శేఖర్ గౌడ్, మొగిలి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

**పెబ్బేరు డిసెంబరు 9 ప్రభాతవార్త :** పెబ్బేరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కారుపాకుల వెంకట్ రాములు యాదవ్ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి,మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు, మెంబర్ అఫ్ రాజ్యసభ సభ్యురాలు సోనియా గాంధీ అనేక రాజకీయ దృష్టి శక్తులు తెలంగాణ స్వరాష్ట్ర కలను అడ్డుకోవాలని చూసిన కాంగ్రెస్ పార్టీ అధికారమే కాకుండా తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్ష మేరకు తెలంగాణ రాష్ట్ర కలను సహకారం చేసిన తెలంగాణ తల్లి సోనియా గాంధీ జన్మదిన వేడుకలు పురస్కరించుకొని పెబ్బేరు పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పటల్ నందు బ్రెడ్ పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సోనియా గాంధీ చేసిన సేవలను కొనియాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మన్యం,నరేందర్, తోమలపల్లి కృపాకర్ రెడ్డి,మహేశ్వర్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు ముస్తాక్, విజయసింహా రెడ్డి,వల్లపు రెడ్డి రణధీర్ రెడ్డి,అనిల్ కుమార్, పబ్బ విజయవర్దన్ గౌడ్,వెంకటరత్నం నాయుడు,రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.


ఉప్పునుంతలలో కేక్ కట్‌చేసి సంబరాలు

**మక్తల్ టౌన్ డిసెంబంరు 9 ప్రభాత వార్త:** మక్తల్ నియోజకవర్గ పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ జన్మదిన వేడుకలు స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకొని మక్తల్ కాంగ్రెస్ పార్టీ తరఫున సోనియాగాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు . నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. సోనియాగాంధీ చలువతోనే డిసెంబర్ 9వ తేదీన తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుపై తొలి ప్రకటన వెలువడిందని, కేవలం సోనియా చొరవతోనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని నాయకులు గుర్తు చేశారు. రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియా గాంధీకి గుర్తుగానే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపించారని అన్నారు. కార్యక్రమంలో నాయకులు లక్ష్మారెడ్డి, కట్ట సురేష్ గుప్త, గణేష్‌కుమార్, ఏ.రవికుమార్, చంద్రకాంత్ గౌడ్, గొల్లపల్లి నారాయణ, కావలి రాజేందర్, వాకిటి భాస్కర్, కట్ట వెంకటేష్ నాగరాజ్,కావలి ఆంజనేయులు, చందాపూర్ వెంకటరాములు, ఓబులేష్, చెన్నయ్య గౌడ్, ఫయాజ్, కల్వరి గోవర్ధన్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

**కృష్ణ, డిసెంబరు 9 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలంగాణ రాష్ట్ర సచివాలయం లో ఏర్పాటు చేసిన, తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ సందర్భంగా రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర సమయంలో కృష్ణ మండలం, గుడేబల్లూరు గ్రామం, టైరోడ్ లో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి తొలి విగ్రహానికి మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి ఆదేశాలమేరకు పులమాల వేసి నివాళులర్పించారు. అదే విధంగా ఈ రోజు కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలందరికి శుభాకాంక్షలు తెలియజేస్తూ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణ, మాగనూరు, మక్తల్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.


ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్ పంపిణీ


సోనియాగాంధీ జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం


సోనియా గాంధీ జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

## పంచమ వార్షిక బ్రహ్మోత్సవాలకు పూర్తయిన ఏర్పాట్లు

**దేవరకద్ర, డిసెంబరు 9 ప్రభాతవార్త :** కౌకుంట్ల మండలం సమీపంలోని సిద్ధి వినాయక నగర్ లో కొలువుదీరిన శ్రీ సిద్ధి వినాయక దేవాలయ పంచమ వార్షిక బ్రహ్మోత్సవాలు మంగళవారం నుండి ప్రారంభం కానున్నాయి. ప్రతి ఏడాది శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర వేర్ హౌసింగ్, పిఎఫ్టి ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ప్రతి ఏడాది మాదాడి తరుణ కృష్ణారెడ్డి, అడుసుమిల్లి ప్రశాంతి రాముల ఆధ్వర్యంలో శ్రీ సిద్ధి వినాయక దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహిస్తారు. అందులో భాగంగానే ఈ ఏడాది కూడా స్వామివారి పంచమ వార్షిక బ్రహ్మోత్సవాలకు నిర్వాహకులు అని ఏర్పాటు చేశారు.

**బ్రహ్మోత్సవాల విశేషోత్సవాలు ...** శ్రీ సిద్ధి వినాయక దేవాలయ పంచమ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాల ప్రారంభం మొదటిరోజు స్వామివారి సన్నిధిలో గణపతి పూజ, పుణ్యాహవచనం, రక్షాబంధనం, పంచగవ్య ప్రాశనం, అంకురార్పణ, అఖండ జ్యోతి, దీపారాధన, తీర్థప్రసాద వితరణ తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. అలాగే ఈనెల 11న యాగశాల ప్రవేశం, అగ్ని ప్రతిష్టాపన, మూర్తి కుంభ, మండల దేవాతారాధనలు, మహాగణపతి హవనం, నిత్య పూర్ణాహుతి, 12న వరసిద్ధి వినాయక స్వామివారికి అన్నాభిషేకం, రజత పుష్పార్చన, మహా మంగళ నీరాజనం, మహా లింగార్చన, మహా మంత్రపుష్పం, యాగశాలలో నిత్య హోమాలు, నిత్య పూర్ణాహుతి 13న ఉత్సవాంగ శతఘటాభిషేకం, యాగశాల బలి, మహా పూర్ణాహుతి, మహా కుంభ ప్రోక్షణ, శ్రీ వినాయక తీర్థోత్సవం, శ్రీ పార్వతీ పరమేశ్వర శాంతి కళ్యాణ మహోత్సవం, మహా దాశీనిర్వచనం అలాగే శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారికి పల్లకి సేవ తదితర పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. స్వామివారి ఈ పవిత్ర మహోత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఉత్సవ నిర్వాహకులు మాదాడి తరుణ కృష్ణారెడ్డి, శ్రీ అడుసుమిల్లి ప్రశాంతి రాము కోరారు.

## సమస్యలను పరిష్కరించాలంటూ అదనపు కలెక్టర్ వినతి పత్రం

**నారాయణపేట టౌన్, డిసెంబరు 9 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం గొర్ల పెంపకందారుల సంక్షేమానికి కావాలసిన నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యం చేస్తుందని గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం జిల్లా కన్వీనర్ కనకప్ప, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్ అన్నారు. సోమవారం జిల్లా అదనపు కలెక్టర్‌కు గొర్ల కాపరుల సమస్యలపై వినతి పత్రం అందజేశారు. గత రాష్ట్ర ప్రభుత్వం అవినీతి సాగుతో రెండో విడత గొర్రెల పంపిణి చేయకుండా రెండేళ్ల తర్వాత డిడిలు వాపస్ ఇచ్చిందన్నారు. దీంతో గొల్ల కురుమలు ఆర్థికంగా నష్టపోయారని అన్నారు. వివిధ ప్రమాదాల్లో ప్రతిరోజు వందలాది గొర్రెలు మృత్యువాత పడుతున్నాయి అన్నారు. ఎలాంటి నష్టపరిహారం ఇవ్వడం లేదన్నారు. జిల్లాలో గొర్రెలకు మేతదొరకక సుదూర ప్రాంతాలకు వలస వెళ్లడం జరుగుతుంది. వలస వెళ్లిన దగ్గర అనేక ప్రమాదాలకు గొర్లు, మరియు పెంపకం దారులు మృత్యువాత పడుతున్నారన్నారు. గొర్రెల కాపరులకు రూ. 10 లక్షల పరిహారం ఇవ్వాలని అన్నారు. గొర్లకు ప్రభుత్వం గతరెండు సంవత్సరాలుగా నట్టలనివారణ మందులు, వైద్యం అందించడం లేదన్నారు. పశువైద్యశాలలో ఖాళీగా ఉన్న డాక్టర్ సిబ్బంది పోస్టులు వెంటనే భర్తీచేసి ఆసుపత్రి సమయపాలన ఉదయం 7గంటలకు మార్చాలని డిమాండ్ చేశారు. 50 సంవత్సరాలు నిండిన గొర్లకాపరులకు రూ. 5000 పెంచన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. వినతి పత్రం అందించిన వారిలో గొర్ల మేకల పెంపకందారుల సంఘం నాయకులు మహేశ్, సంతోష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బాలప్ప, రైతు సంఘం నాయకులు నర్సిములు, రాములు, హన్మంతు, వెంకటప్ప తోబాటు తదితరులు పాల్గొన్నారు.



అదనపు కలెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

## గ్రూప్ 4 ఉద్యోగానికి ఎంపికైన అభ్యర్థికి సన్మానం

**దేవరకద్ర, డిసెంబరు 9 ప్రభాతవార్త :** దేవరకద్ర మండలం కోయిల్ సాగర్ లో గ్రూప్ 4 ఉద్యోగానికి ఎంపికైన అభ్యర్థికి గ్రామ యువ నాయకుడు కోయిల్ సాగర్ చందూగౌడ్ సోమవారం ఘనంగా సన్మానించారు. కోయిల్ సాగర్ గ్రామానికి చెందిన టి.చెన్నయ్య అనే యువకుడు గ్రూప్ 4 ఉద్యోగానికి ఎంపికయ్యాడు. దీంతో గ్రామానికి పేరు ప్రతిష్టలతో తెచ్చి పెట్టిన చెన్నయ్యను గ్రామంలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో గ్రామ యువ నాయకుడు చందుగౌడ్ ఘనంగా సన్మానించారు. పూలమాలవేసి శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో పాశం రఘు యాదవ్, మోహన్ యాదవ్, ఎం.డి ఖాజా, వెంకటయ్య, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



## ఐటిఐ పాసైన విద్యార్థుల కోసం ఈ నెల 13న అప్రెంటీస్, జాబ్ మేళా

**గద్వాల, డిసెంబరు 9 ప్రభాతవార్త :** గద్వాలలో ఐ.టి.ఐ పాసైన 18 నుండి 29 సంవత్సరాల వయసు గల విద్యార్థుల కోసం అప్రెంటిస్/జాబ్ మేళా 13.12.2024 న గవర్నమెంట్ ఐ.టి.ఐ గద్వాలలో నిర్వహించబడుతుందని ఐ.టి.ఐ ప్రిన్సిపాల్ ఎస్. వి.వి సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఐ.టీ.సీ ఫుడ్ ప్రాసెసింగ్, మెదక్, తెలంగాణ వారి ఆధ్వర్యంలో తేదీ 13.12. 2024 నాడు అప్రెంటిస్/జాబ్ మేళా నిర్వహించబడుతుందని తెలిపారు.కావున ఆసక్తిగల విద్యార్థిని విద్యార్థులకు (18 నుండి 29 సంవత్సరాల వయసు కలవారు) ఈ నెల 13వ తేదీ ఉదయం 10 గంటలకు తమ యొక్క ఒరిజినల్ సర్టిఫికెట్లు తీసుకొని గవర్నమెంట్ ఐ.టి.ఐ గద్వాల, ఫార్మర్స్ గెస్ట్ హౌస్, మార్కెట్ యార్డ్ నందు హాజరు కాగలరని తెలిపారు.ఈ జాబ్ మేళా సంబంధిత వివరాలను, ఇతర సమాచారం కోసం, విద్యార్థులు ఈ క్రింది నంబర్లను 9110523925, 83414 41763 సంప్రదించవచ్చని తెలిపారు.

## ప్రతి మంగళ, బుధ, శుక్రవారాల్లో సధరన్ క్యాంపులు డీఆర్డీఓ

**గద్వాల,డిసెంబరు 9 ప్రభాతవార్త :** జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో వికలాంగులకు సర్టిఫికెట్స్ కొత్తవి రెన్యువల్ కొరకు సదరం క్యాంపులు నిర్వహిస్తున్నట్లు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నర్సింగరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదరం క్యాంప్స్ ప్రతి మంగళ, బుధ, శుక్ర వారాలలో నెల మొత్తం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అర్హత గల వికలాంగులు సర్టిఫికెట్స్ కొత్తవి పొందడానికి ముందే మీసేవ కేంద్రాలలో సదరం స్లాట్ బుకింగ్ చేసుకోవాలని, బుకింగ్ చేసుకున్నవారు నిర్ణయించిన తేదీలలో ప్రభుత్వ హాస్పిటల్ నందు హాజరు కావాలని అన్నారు. హాజరైన వారికి అదే రోజు సదరం సర్టిఫికెట్ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ఈ క్యాంప్ లు ఈనెల 17,24,31 తేదీన కంటి వికలత్వం గల వారికి 11,18 తేదీలలో శారీరక వికలత్వం గల వారికి 12,19 తేదీలలో శారీరక మానసిక వికలత్వం వారికి 06,13,20,27 తేదీలలో చెవిటి, మూగ వికలత్వం గలవారికి క్యాంపులు నిర్వహించినట్లు ఆయన తెలిపారు.

## రూ.2729 ధర పలికిన ఆర్ఎస్ఆర్

**దేవరకద్ర,డిసెంబరు9 ప్రభాతవార్త:** దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ యార్డుకు సోమవారం రైతులు 254 కింటాళ్ళ ఆర్ఎస్ఆర్ ధాన్యాన్ని విక్రయానికి తీసుకవచ్చారు.వీటికి అత్యధికంగా కింటాల్‌కు రూ.2729 ధర పలికింది.అతి తక్కువగా రూ.2152 ధర పలికినట్లు మార్కెట్ అధికారులు తెలిపారు

## ఆర్టీసీ డిపో మేనేజర్‌కు వేముల గ్రామస్తుల వినతి

**ఇటిక్యాల డిసెంబరు 9 ప్రభాతవార్త :** మండల పరిధిలోని వేముల స్టేజిలో గద్వాల ఆర్టీసీ డిపో కు సంబంధించిన బస్సులను నిలిపివేసి ప్రయాణికులకు సౌకర్యం కల్పించాలని సోమవారం గ్రామానికి చెందిన నాయకులు జగదీశ్‌రెడ్డి, సూరి, ప్రవీణ్ తదితరులు గద్వాలడిపో ఇన్చార్జి మేనేజర్ శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. వినతి పత్రంలో వేముల స్టేజిలో కర్నూలు నుండి గద్వాల్ వెళ్లే సమయంలో. గద్వాల్ నుండి కర్నూలు వెళ్లే సమయంలో గద్వాలకు చెందిన డిపో బస్సులను నిలిపితే వేముల. షాబాద్. చాగాపురం. ఉదండాపురంబట్లదిన్నే. తదితర గ్రామాల కు వెళ్లే ప్రయాణికులకు మేలు జరుగుతుందని వేముల స్టేజిలో ఆర్టిసి బస్సులను ఆపే విధంగా చూడాలని వినతిపత్రంలో కోరారు. గతంలో 3 సార్లు వినతి పత్రం ఇచ్చిన కూడా బస్సు లు నిలపడం లేదని సాయంత్రం సమయాలలో పై గ్రామాల నుండి వచ్చే ప్రజలు చాలా ఇబ్బంది పడుతు న్నారని వేముల స్టేజీలో ఆపకుండా ముందు ఉన్న కోదండపురం స్టేజిలో ఆపితే అక్కడి నుండి ఇక్కడికి వెనక్కి రావాలంటే దాదాపు 3 కిలోమీటర్లు అవుతుందని ప్రయాణికులు ఇబ్బందులను గమనించి స్టేజిలో బస్సులను నిలపాలని వినతి పత్రంలో వారు కోరారు. ఇంచార్జ్ డిపో మేనేజర్ శ్రీనివాస్‌రెడ్డి స్పందిస్తూ తప్పకుండా డ్రైవర్ లకు సమాచారం ఇచ్చి బస్సు లను నిలిపే విధంగా చూస్తామని గ్రామస్తులకు ఆమె ఇవ్వడం జరిగిందని గ్రామస్తులు తెలిపారు. ఈకార్యక్రమంలో మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు జగదీష్ రెడ్డి. మాజీ సర్పంచ్ సూరి, ప్రవీన్, మహేష్, వెంకట్రాముడు, భాస్కర్, శ్యామ్, నాగేష్, బీసన్న తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో వాహనదారులకు తీరిన సమస్య



రోడ్డు దాటడానికి ఏర్పాట్లు చేసిన దృశ్యం

**బాలానగర్ డిసెంబరు 9 ప్రభాతవార్త :** బాలానగర్ మండల కేంద్రంలో ఫ్లై ఓవర్ నిర్మాణ పనులు జరుగుతున్న దృష్ట్యా మండల కేంద్రానికి వచ్చే వాహనదారులు మరియు గ్రామ ప్రజలు రోడ్డు దాటడానికి తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. సోమవారం ఈ మేరకు ఓబీసీ చైర్మన్ తిరుపతి సంబంధిత అధికారులతో మాట్లాడి రోడ్ దాటడానికి ఏర్పాట్లు చేయించారు. మండల కేంద్రంలోని హిల్ పార్క్ హోటల్ ఎదురుగా మరియు భవాని మాత ఆలయం ఎదురుగా వాహనదారులు రోడ్డు దాటడానికి ఏర్పాటు చేయించారు. తిరుపతి చేసిన కృషి పట్ల మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ చైర్మన్ తిరుపతి, ఎస్సై తిరుపాజి, ఏఎంసీ డైరెక్టర్ భాస్కర్ గౌడ్, యాదయ్య, సాయి చరణ్, చక్రం తదితరులు పాల్గొన్నారు.

## గార్లపాడు గ్రామాన్ని నూతన మండలంగా ప్రకటించాలి

**కోయిలకొండ, డిసెంబరు9 ప్రభాతవార్త:** కోయిలకొండ మండలంలోని గార్లపాడు గ్రామాన్ని నూతన మండలం గా ప్రకటించాలని మండల జేఏసీ కన్వీనర్ వెంకట్రామిరెడ్డి, జేఏసీ నేతలు దామాయపల్లి వెంకటేష్ లు డిమాండ్ చేశారు. నారాయణపేట ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి గార్లపాడు గ్రామాన్ని మండలంగా ప్రస్తావించడం కాకుండా ప్రకటింపజేయాలని జేఏసీ నేతలు ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలలోపే గార్లపాడు గ్రామాన్ని మండలం గా ప్రకటించి కొత్త మండలంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని మండల సాధన సమితి నేతలు అన్నారు. ఈ కార్యక్రమంలో జంగం ఆంజనేయులు, పేట రాజు, బొట్టు వెంకటయ్య, వెంకటయ్య చారి, హరిజన బాలప్ప, ఊదరి గోపాల్, వీరయ్య, కమ్మరి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## లద్దెపురుగు ఆశించకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి

**లింగాల, డిసెంబరు9 ప్రభాతవార్త:** వేరుశనగ పంటలో లద్దెపురుగు ఆశించి పంటను నష్టపరుస్తాయని రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని మండల వ్యవసాయాధికారి అనిల్ అన్నారు. సోమవారం మండలపరిధిలోని రాయవరంగ్రామంలోని వేరుశనగ పంటలను పరిశీలించారు. అనంతరం రైతులకు పలు సలహాలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ వేరుశనగ పంటలో లద్దెపురుగు ఉదృతీ ఉండడం వల్ల ఎకరానికి స్పైనోసాడ్ 60 మిల్లీ లీటర్లు సాయంత్రం సమయంలో పిచికారి చేయాలని సూచించారు. వేరుశనగలో మచ్చ తెగుళ్లు ఉండడంతో నివారణకు టేబుకెనజోల్ 250 మిల్లీ లీటర్లు ఎకరానికి 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలని కోరారు. దోమ తెగుళ్ళు ఉండడంతో ల్యాసర్ గోల్డ్ 300 గ్రాములు ఎకరానికి 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలని సూచించారు. వేరుశనగ విత్తిన 45 రోజులకు ఊడలు దిగె సమయం లో కచ్చితంగా జిప్సం ఎకరానికి4 బస్తాలు (200 కిలోలు) చల్లుకోవడం వల్ల అవుటాన్ మంచిగా వచ్చి అధిక దిగుబడులు అధికంగా వస్తాయని సూచించారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి భరత్, రైతులు గోపి సాగర్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె

**లింగాల, డిసెంబరు9 ప్రభాతవార్త:** సమగ్ర శిక్ష ఉద్యోగులు సమ్మెకు సంబంధించిన వినతిపత్రాన్ని మండల విద్యాధికారికి సమగ్ర శిక్ష ఉద్యోగులు సోమవారం అందజేశారు. సమగ్ర శిక్ష ఉద్యోగులు గతంలో సమ్మె చేస్తున్న సమయంలో ప్రస్తుత సిఎం రేవంత్‌రెడ్డి, గతంలో పిసిసి అధ్యక్షులు పదవీలో ఉన్నప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను పరిష్కారిస్తామని హామీఇచ్చారు. ఇచ్చిన హామీని సిఎంరేవంత్ రెడ్డి మాటను నిలబెట్టుకోవాలని సమగ్ర శిక్ష రాష్ట్ర కమిటీ జెఏసి పిలుపు మేరకు రాష్ట్ర స్థాయిలో సమగ్ర శిక్ష ఉద్యోగులందరూ సమ్మె పాల్గోలని నిర్ణయం మేరకు సోమవారంలింగాల మండల కేంద్రంలోని సమగ్ర శిక్ష ఉద్యోగులు సమ్మెకుసంబంధించిన వినతిపత్రాన్ని మండలవిద్యాధికారి బషిర్‌అహ్మద్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ విద్యాలయం యస్ఓ శారద, పిజిసి ఆర్ టిలు, సిఆర్ టిలు, ఎంఆర్సి సిబ్బంది సాయికిరణ్, శ్రీనివాసులు, కృష్ణయ్య, హరిలాల్, విష్ణు, రవివర్మ పాల్గొన్నారు.

## మాజీ సర్పంచుల ముందస్తు అరెస్టు

**చిన్నచింతకుంట, డిసెంబరు9 ప్రభాతవార్త:** పెండింగ్ బిల్లులు చెల్లించాలని అసెంబ్లీ ముట్టడికి రాష్ట్ర సర్పంచుల సంఘం జేఏసీ పిలుపు ఇవ్వగా సోమవారంఆయా గ్రామాల మాజీ సర్పంచ్ లను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగాపల్లమర్రి గ్రామం మాజీ సర్పంచ్ రవీందర్‌రెడ్డి బండర్ పల్లి మాజీ సర్పంచ్ సతీష్ తోపాటు బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు కోటా రాములు మాట్లాడుతూ అప్పులు చేసి గ్రామాభివృద్ధికి పాటుపడితే ఇప్పటివరకు ప్రభుత్వం పెండింగ్ బిల్లులు చెల్లించలేదని వెంటనే పెండింగ్ బిల్లులు చెల్లించాలని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అరెస్టు చేస్తారా అంటూ వారు ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు ఎన్ని మార్లు అరెస్టులు చేసినా పెండింగ్ బిల్లుల కోసం పోరాటం ఉదృతం చేస్తామన్నారు సాయంత్రం పోలీసులు సొంత పూచికత్తుతో పంపించి వేశారు.

## కళాశాల విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం

**వెల్దండ, డిసెంబరు 9 ప్రభాతవార్త:** ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత స్థాయికి రావాలని కళాశాల ప్రిన్సిపాల్ గోపాల్ రావు అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం ప్రిన్సిపాల్ గోపాల్‌రావు అధ్యక్షతన తల్లిదండ్రులతో సమావేశమైనారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థుల హాజరు శాతం మార్కుల వివరాలను విద్యార్థి ఏ స్థాయిలో ఉన్నారు, వారి శక్తి సామర్థ్యాల గురించి తల్లిదండ్రులకు తెలియజేశారు. మార్చిలో జరగబోయే వార్షిక పరీక్షలకు కేవలం 80 రోజుల సమయం ఉన్నందున ప్రతి విద్యార్థి కష్టపడి చదవి సమయాన్ని సద్విని చేసుకోవాలని కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.

## బిఆర్ఎస్ నేతలు ప్రజాధనం బొక్కేస్తూ కొత్తదందాకు చెరలేపారు

**కొత్తకోట డిసెంబరు 9 ప్రభాతవార్త:** ఆంధ్ర కర్ణాటకలో సరిహద్దు రాష్ట్రాల్లో తక్కువ ధరకు ధాన్యం కొని తెలంగాణలో అమ్మిదళారీల అవతారం ఎత్తి బిఆర్ఎస్ నాయకులు లబ్ధి పొందు తున్నారని కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం కొత్తకోట మండలంలో సాయంత్రం నాటవెల్లి గ్రామం కొనుగోలు కేంద్రం లో కిసాన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పరిశీలించి దళారీల ధాన్యాన్ని పట్టుకు న్నారు. ఈ నెల 7న సాయంత్రం డిసిఎం ఎపి 39యుఎఫ్ 0172 ధాన్యం తీసుకురావడం జరిగిందని తెలిపారు. గత పదేళ్ల నుండి టిఆర్ఎస్ నాయకులు ఎప్పటికప్పుడు రైతుల్ని దగా చేస్తూ జేబు నింపుకునే దళారులుగా మారి ప్రజాధనం బొక్కేస్తూ కొత్తదందాకు చెరలేపారని తెలిపారు. గ్రామాలలో రైతులు ఆక్రమ దందా చేస్తున్న దళారీలను గ్రామస్తులు రైతులు ఆ ధాన్యంను పట్టుకొని అధికారులకు అప్పజెప్పడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ గొల్లబాబు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు బిచుపల్లి యాదవ్, చర్లపల్లి శేఖర్ రెడ్డి, శ్రీను, మాసన్న, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుర్తి మార్కెట్ యార్డ్‌ను తనిఖీ చేసిన కేవీఎన్‌రెడ్డి

**కల్వకుర్తి, డిసెంబరు 9 ప్రభాతవార్త:** కల్వకుర్తి మార్కెట్ యార్డ్‌ను సోమవారం సాయంత్రం వ్యవసాయ కమిషన్ సభ్యులు కేవీఎన్‌రెడ్డి ఆకస్మికతంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ మార్కెట్‌లోని సమస్యలని అడిగి తెలుసుకున్నారు. అలాగే రైతులకు ఇలాంటి సమస్యలు రాకుండా చూడాలని అధికారులకి సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రైతులకు పెద్దపీట వేస్తుందని, ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరం లోపే ఎక్కడ లేని విధంగా రూ.2లక్షల రుణమాఫీ చేసిందన్నారు. కార్యక్రమంలో బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షులు కాయితీ విజయ్‌కుమార్‌రెడ్డి, నాయకులు వేమారెడ్డి, ముత్యల్‌రెడ్డి, శివప్రసాద్ తదితరులు ఉన్నారు.

## ఆరోగ్య శాఖ మంత్రికి వినతి

**నారాయణపేట టౌన్, డిసెంబరు 9 ప్రభాతవార్త :** తెలంగాణ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు సోమవారం నారాయణపేట శాసన సభ్యురాలు డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి కలసి నియోజకవర్గంలోని సమస్యలను వివరించి వైద్య రంగంలో మౌలిక సదుపాయాల గురించి చర్చించారు . అనంతరం వైద్య ఆరోగ్యశాఖ లో సమస్యలు మరియు అవసరాల గురించి వినతి పత్రం అందజేశారు.

# ట్రాఫిక్ నిబంధనలు పాటించాల్సిందే



బిజినేపల్లిలో వాహనాలు తనిఖీ చేస్తున్న ఎస్ఐ

**బిజినేపలి, డిసెంబరు9 ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు విధిగా పాటించి, బాధ్యతతో రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలని ఎస్ఐ కె.శ్రీనివాసులు సూచించారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో విస్తృతంగా వాహనాల తనిఖీ చేపట్టారు. వాహనదారులు హెల్మెట్, సీటు బెల్టు ధరించాలన్నారు. సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయ కూడదన్నారు. నంబర్లను ట్యాంపరింగ్ చేయడం, ట్రిపుల్ రైడింగ్, అదనపు సైలెన్సర్లపై ప్రత్యేక దృష్టిసారించినట్లు చెప్పారు. ఆటోల్లో పరిమితి మించితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. రహదారిపై వాహనాలు నడిపేటప్పుడు ట్రాఫిక్ నిబందనలు పాటించాలని సూచించారు. డ్రైవింగ్ లైసెన్ లేకుండా వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని, 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరు డ్రైవింగ్ లైసెన్ తీసుకోవాలని కోరారు. లైసెన్‌లేకుండా డ్రైవింగ్ చేస్తే జరిమానాతో పాటు మూడు నెలల జైలు తప్పదని తెలిపారు. యువత ఓవర్ స్పీడ్, రాంగ్ రూట్ డ్రైవింగ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్ చేస్తూ ప్రాణాలమీదకు తెచ్చుకుంటున్నారని, రాంగ్ సైడ్ డ్రైవింగ్‌తో ఎక్కువ ప్రమాదాలు జరిగాయని అన్నారు. నిర్లక్ష్య డ్రైవింగ్ అత్యంత ప్రమాదకరమని, బైక్ నడిపే ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని, వెనుక కూర్చున వ్యక్తి సైతం హెల్మెట్ ధరించాలని సూచించారు. తనిఖీల్లో ఏఎస్ఐ శ్రీనివాసులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మద్యపానం సేవించి వాహనాలు నడపరాదు





వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**నారాయణపేట టౌన్, డిసెంబరు9 ప్రభాతవార్త:** మద్యపానం సేవించి వివాహనాలు నడపరాదని ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ బాలరాజు అన్నారు. జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు సోమవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని సత్యనారాయణ చౌరస్తాలో ట్రాఫిక్ పోలీసులు వాహనదారులకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ బాలరాజు మాట్లాడుతూ వాహనదారులు మద్యపానం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. మద్యపానం సేవించి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదానికి గురై అవకాశం ఉంటుందని, జాగ్రత్తగా వచ్చే వారి వాహనాలకు కూడా రోడ్డు ప్రమాదాలుజరిగా అవకాశం ఉంటుంది కావున వాహనదారులు మద్యపానం సేవించి వాహనాలు నడపరాదని డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో దొరికితే జరిమానా తో పాటు జైలుకు పంపించడం జరుగుతుంది అనితెలిపారు. మద్యపానం సేవించడం వల్ల ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోయే అవకాశం ఏకువ ఉంది కాబట్టి వాహనదారులు కచ్చితంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపరాదు. వాహనాలు నడిపేవారు విధిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించవలెను. వాహనదారులు మెయిన్ రోడ్డు పై వాహనాలను పార్కు చేయరాదు. టూ వీలర్స్‌పై ఇద్దరకు మించి ప్రయాణించరాదు. ఆటోలలో ఎక్కువ మంది పిల్లలను మరియు కూలీలను ఎక్కించుకోరాదు. ఆటోలో సీట్ పర్మిట్ ఉన్నంతవరకే ప్యాసింజర్ ఎక్కించుకోవాలి. డ్రైవింగ్ చేస్తూ సెల్ఫోన్ మాట్లాడరాదు. రాష్ డ్రైవింగ్ చేయరాదు. పరిమిత వేగంలో వాహనాలు నడపాలి. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటించి పోలీస్ వారికి సహకరించాలని ట్రాఫిక్ కానిస్టేబుల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు గోవింద్, వాహనదారులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులను తక్షణమే చెల్లించండి



సిపిఐ ఎంఎల్ నాయకులను అరెస్టు చేస్తున్న పోలీసులు

**నారాయణపేట టౌన్, డిసెంబరు9 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగామాజీ సర్పంచులు తమకు అందవలసిన పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని చలో అసెంబ్లీ కార్యక్రమానికి పిలుపునిచ్చిన రాష్ట్ర సర్పంచుల సంఘం పిలుపునిచ్చిన సందర్భంగా కార్యక్రమానికి వెళుతున్న మాజీ సర్పంచ్‌లను పోలీసులు అరెస్టు చేశారు. బేగం బజార్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్ట్ అయిన వారిలో నారాయణపేట జిల్లాలోని పలు మండలాల మాజీ సర్పంచులు ఉన్నారు. అక్రమంగా అరెస్టు చేయడాన్ని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్, ప్రజా పంథా జిల్లా నాయకులు సలీమ్, రామాంజనేయులు, కృష్ణయ్య, ఈశ్వర్ తీవ్రంగా ఖండించారు. గ్రామాల్లో గ్రామపంచాయతీ నిధులు ఎన్ఆర్ఈజీఎస్ నిధులక్రింద సిసి రోడ్‌లు డ్రైనేజీలు గ్రామ పంచాయతీ భవనాలు మన ఊరు మనబడిలో టాయిలెట్స్ పాఠశాల భవనాలను నిర్మించడమైనది గ్రామ అభివృద్ధిలో భాగస్వాములైన మాజీ సర్పంచులు రెండున్నర ఏళ్ల నుండి బిల్లులు చెల్లించడం లేదన్నారు. మాజీ సర్పంచులు లక్షలాది రూపాయలు పెట్టిన పెట్టుబడులు తిరిగి చేతికి వడ్డీలు పెరిగిపోయి అప్పుల పాలై బిల్లులురాక సతమతమై పోయారన్నారు. కొత్త ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడిచిన బిల్లును చెల్లించకపోవడం దారుణమన్నారు. మానసిక క్షోభను అనుభవించి అనేకమంది సర్పంచులుఆత్మహత్యలకు పాల్పడ్డారన్నారు. ప్రభుత్వం మారిన తీరు మారలేదు బిల్లులు రాలేదు మాజీ సర్పంచుల పట్ల పక్షపాత ధోరణిని అవలంబిస్తూ వారి డిమాండ్లను నెరవేర్చక పోగా తమ డిమాండ్లు నెరవేర్చాలని ఆందోళన చేస్తున్న ప్రజాప్రతినిధులను అరెస్టుచేయడం అక్రమంగా అరెస్టు చేయడాన్ని అప్రజాస్వామికమన్నారు. అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని పెండింగ్ బిల్లులు చెల్లించాలన్నారు డిమాండ్లు పరిష్కరించాలని కోరారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలి

**ఇటిక్యాల డిసెంబరు9 ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు వండి పెట్టే మధ్యాహ్న భోజనం తయారీలో నాణ్యత పాటించాలని బియ్యాన్ని పరిశుభ్రంగా ఉంచాలని అలాగే ఆకుకూరలు, కూరగాయలను మార్కెట్లో నాణ్యమైనవి కొనుగోలు చేయాలని వంట ఏజెన్సీలను తాప సిల్దార్ నరెందర్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ బిఎం. సంతోష్ ఆదేశాల మేరకు వారంలో రెండు రోజులపాటు అధికారులు మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేయాలని ఆదేశాలు ఇవ్వడంతో సోమవారం మండల పరిధిలోని గోపాల్ దిన్నె గ్రామంలో ప్రాథమిక పాఠశాలను ఆర్ ఐ. భీమ్ సేన్‌రావు తో కలిసి తాహసిల్దార్ నరేందర్ తనిఖీ చేశారు. విద్యార్థులకు వండిన మధ్యాహ్నం భోజనాన్ని క్షుణ్ణంగా పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన భోజన వండి పెట్టాలని ఆదేశించారు. నిర్లక్ష్యం వహిస్తే ఇబ్బందులు ఉంటాయన్నారు. ఈ సందర్భంగా తహసి ల్దార్‌కు వంట ఏజెన్సీలకు జీతాలు వంట బిల్లులు రావాల్సి ఉందన్నారు.

## చెరుకు రైతులను ఆదుకోండి

### అమరచింత నుండి వనపర్తి వరకు పాదయాత్ర చేసిన రైతులు





**కొత్తకోట డిసెంబరు9 ప్రభాతవార్త:** చెరుకు రైతులను ప్రభుత్వంతో పాటు కృష్ణవేణి పరిశ్రమ యాజమాన్యం ఆదుకోవాలని ఉమ్మడి జిల్లాల చెరుకు రైతులసంఘం అధ్యక్షులు రాజుఅన్నారు. సోమవారం అమరచింత నుండి వనపర్తి జిల్లా కలెక్టర్ వరకు చెరుకు రైతులు ర్యాలీ చేస్తూ కొత్తకోట చౌరస్తాలో మాట్లాడారు. ఈ కార్యక్రమానికి సీడీసీ చైర్మన్ గొల్లబాబు, మాజీ సీడీసీ చైర్మన్ చెన్నకేశవ రెడ్డి పాల్గొని రైతులకు సంఘీభావం తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ చెరుకురైతుల పాలిట శాపంగా మారిన కేంద్ర ప్రభుత్వం లోపభూయిష్ట రికవరీ విధానాన్ని రద్దు చేయించాలని అన్నారు. స్వామినాథన్ కమిషన్ సిపారుసు ప్రకారం తన్ను చేరుకుకు 6వేలు గుట్టుబాటు ధర ఇవ్వాల్సి ఉండగా కనీసం జాహిరాబాద్ నుండి కొనుగోలు చేసి తెస్తున్నధర 4250 రూపాయలు కృష్ణవేణి రైతులకు ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణాలో వరి రైతులకు ఇస్తున్నట్లుగా చెరుకు రైతులకు తన్ను చెరుకుకు 1000 వెయ్యి బోనస్ ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. పరిశ్రమలకు చెరుకు పంపిన 14 రోజుల్లో యాజమాన్యం చెరుకు రైతుల ఖాతాలో డబ్బులు జమ చేయాలి, ఆలస్యమైతే 16 శాతం వడ్డీ తో చట్ట ప్రకారం ఇప్పించాలని పేర్కొన్నారు. చెరుకు పంట వేయించడం లేదని ఫీల్డ్ మెన్లను రాజీనామా చేయమని వేదిస్తున్న పరిశ్రమ జియం రూపేష్ కుమార్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కృష్ణవేణి పరిశ్రమ పరిధిలో స్థానికేతరులే ఉద్యోగాలతో లబ్ధిపొందుతున్న స్థానికులకు జరుగుతున్న అన్యాయాన్నినివారించి న్యాయం చేయాలనీ డిమాండ్ చేశారు. చెరుకు రైతులకు సబ్సిడీ కింద అవసరమైనన్ని డ్రిప్పు పరికరాలు ప్రభుత్వం నుండి ఇప్పించాలి, అలాగే డ్రిప్పు కాలపరిమితిని 7 నుండి 5 సంవత్సరాలకు తగ్గించాలని తెలిపారు. చెరుకురవాణా సమయంలో ఆర్టీవో పోలీసు వరినుండి ఎదురవు తున్న ఇబ్బందులను నీవరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చెరుకు రైతులు వెంకటేశ్వర్‌రెడ్డి, సంజీవరెడ్డి, చంద్రసేనరెడ్డి, రాజు, నారాయణ, రాజశేఖర్‌రెడ్డి, వాసుదేవరెడ్డి, రామచంద్రయ్య పాల్గొన్నారు.

## నేడు జూనియర్ కళాశాల అభివృద్ధిపై సమావేశం

**చిన్న చింతకుంట, డిసెంబరు9 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలోనిర్వహిస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధిపై మంగళవారం ఉదయం 10 గం.లకు అఖిలపక్ష నేతలు, వ్యాపారస్తులతో సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు గ్రామ పంచాయతీ కార్యదర్శి సంతోష్ తెలిపారు. ఈ సమావేశానికి అఖిలపక్ష నేతల తోపాటు వ్యాపారస్తులు తప్పక హాజరుకావాలని ఆయన కోరారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించాలి

### సన్నాహక ఏర్పాట్లు పరిశీలించిన పుర చైర్మన్ ఆనంద్‌గౌడ్



ఏర్పాట్లు పరిశీలిస్తున్న చైర్మన్ ఆనంద్‌గౌడ్

**మహబూబ్‌నగర్, డిసెంబరు9 ప్రభాతవార్త:** డిసెంబర్ 15న జరగబోయే క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించాలని మహబూబ్నగర్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్ ఆదేశించారు. సోమవారం మహబూబ్‌నగర్ ఎంబి చర్చిప్రాంగణంలో క్రిస్మస్ సన్నాహక ఏర్పాట్లను పరిశీలించారు. సభాప్రాంగణాన్ని పరిశీలించి, ఏర్పాట్లల్లో ఎటువంటి లోపాలుఉండకూడదని సూచించారు. శాంతికి ప్రతి రూపమైన యెహోవా భోధించిన భోధనలే నిదర్శనమని పేర్కొన్నారు. ఆయన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, పాస్టర్ వరప్రసాద్, డేవిడ్, శామ్యూయల్, రాజు మరియు ఇతర క్రిస్టియన్ సోదరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ క్రీడలకు కాంగ్రెస్ నాయకుల చేయూత

**రాజాపూర్, డిసెంబరు9 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సీఎం కప్ క్రీడా పోటీలకు రాజాపూర్ మండల కేంద్రం ముస్తాబవుతోంది. ఈనెల10, 11వ తేదీల్లో నిర్వహించే ఈ క్రీడలను మండల యువకులు, క్రీడాకారులు సద్వినియోగం చేసుకుని తమతమ ప్రతిభను కనబరచాలని పలువురు పేర్కొన్నారు. క్రీడలు విజయవంతం అయ్యేందుకు కాంగ్రెస్ పార్టీ రాజాపూర్ మండల అధ్యక్షులు కత్తెర కృష్ణయ్య యాదవ్ తన వంతుగా రూ.10000చేయూతనుఅందించగా, మరో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కల్లేపల్లి భరత్‌కుమార్‌రెడ్డి రూ.10000 అందజేశారు. రాజాపూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వనపర్తి నరహరి రూ.5000అందించగా, రాజాపూర్ గ్రామకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోనెల రమేష్ రూ.5000 తన వంతుగా సహాయం అందించి క్రీడలను విజయవంతం అయ్యేందుకు కృషి చేస్తున్నట్టు వారు తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన క్రీడాకారులు, యువకులుఈ క్రీడల్లోపాల్గొని తమ తమ ప్రతిభను చాటాలన్నారు.



## బి.గోపాలంకు క్రీడా రత్న అవార్డు ప్రదానం

**మక్తల్, డిసెంబరు 9 ప్రభాతవార్త:** మక్తల్ పట్టణానికి చెందిన విశ్రాంత పీఈటి బి.గోపాలం కు కొల్లాపూర్ పట్టణంలోని రాణి ఇందిరా దేవివిద్యా సంస్థల ఆధ్వర్యంలో క్రీడా రత్న అవార్డును ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఈనెల 8న హైదరాబాద్లోని సంస్థ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయనకు క్రీడారత్న అవార్డుతో పాటుజ్ఞాపికలను అందజేసి పూల మాల, శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కే. సాయి ప్రసాద్, కే.మదన్‌మోహన్, చంద్రశేఖర్, స్వామి తదితరులుపాల్గొని బి.గోపాలంను ప్రత్యేకంగా అభినందించారు.

## 10 నుంచి సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె

**ఇటిక్యాల డిసెంబరు9 ప్రభాతవార్త:** విద్యాశాఖలోని సమగ్ర శిక్ష శాఖలో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించే దాకా ఈనెల 10వ తేదీ నుండి సమ్మెకు దిగుతున్నట్లు సోమవారం ఇటిక్యాల మండల విద్యాధికారి వెంకటేశ్వర్లుకు ఎరవల్లి మండల విద్యాశాఖ అధికారి అమీర్ పాషాకు సమ్మె నోటీసును అందులో పని చేస్తున్న ఉద్యోగులు అందించారు.. ఇటిక్యాల, ఎర్రవల్లి మండలాలలో విద్యాశాఖలోని సమగ్ర శిక్షలో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించే దాకాసమ్మెకు వెళ్తున్నట్లు విద్యాశాఖ అధికారులకు సమ్మె నోటీస్‌నువారు అందజేశారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ విద్యాలయ ప్రత్యేక అధికారి ఆసియా బేగం, సిఆర్టి రత్నమాల, సమగ్ర శిక్ష సంఘం మండల అధ్యక్షులు హనుమంతు, ఉపాధ్యక్షురాలు భాగ్యక్ష్మి 2 మండలాల సమగ్ర శిక్ష ఉద్యోగులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ ముట్టడికి బయలుదేరిన మాజీ సర్పంచ్‌ల అరెస్ట్

**ఖిల్లాఘణపురం డిసెంబర్ 9 ప్రభాతవార్త :** మాజీ సర్పంచుల బిల్లుల చెల్లింపుకొరకై రాష్ట్ర సర్పంచ్ల సంఘం అధ్యక్షుల పిలుపుమేరకు సోమవారం చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి బయలుదేరిన పలువురు తాజా మాజీ సర్పంచులు సోలిపూర్ బాలీశ్వర్‌రెడ్డి, షాపూర్ బాలాంజనేయులు గౌడ్, ఘణపురంకు చెందిన వెంకటరమణ తిరుమలయ్య పల్లి గ్రామానికి చెందిన తిరుమలేష్‌ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలో భాగంగా అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై సురేష్ గౌడ్ తెలిపారు.

## తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చడం విరమించుకోవాలి

**ఖిల్లాఘణపురం డిసెంబరు 9 ప్రభాతవార్త:** తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్పు చేయడం మానుకోవాలని తాజా మాజీ ఎంపీపీ కృష్ణ నాయక్ మండలపార్టీ అధ్యక్షులు రాల కృష్ణయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలో తెలం గాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసిఅనంతరం మాట్లాడుతూ కెసిఆర్ 11రోజులపాటు ఆమరణ నిరాహార దీక్ష చేసి దానికి గుర్తింపుగా అప్పటి కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ఏర్పాటును ప్రకటించిన రోజు సందర్భంగా ఈరోజు తెలంగాణ తల్లికి పాలాభిషేకం చేశామని పార్టీలుమారినప్పుడు విగ్రహాల మార్పు మంచి పద్ధతి కాదనితెలంగాణ తల్లిపాత విగ్రహాన్ని కొనసాగించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బుచ్చిబాబు గౌడ్, గొడుగు సత్యం, ఆంజనేయులుగౌడ్, బెస్తగోపాల్, క్యామవెంకటేష్, చిన్న ఆంజనేయులుగౌడ్, తెలుగు చెన్నయ్య, వార్డు మెంబర్ చెన్నయ్య, రాఘవేందర్‌రెడ్డి, పలువురుటిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిరుద్యోగ జాబ్ మేళను సద్వినియోగం చేసుకోండి

**నారాయణపేట టౌన్, డిసెంబరు 9 ప్రభాతవార్త:** జిల్లాలోని నిరుద్యోగులు ఈనెల 11న సికింద్రాబాద్లో జరిగే నిరుద్యోగ జాబ్ మేళా అప్పరెంటికెషిప్ ను సద్వినియోగం చేసుకోవాలని నారాయణపేట జిల్లా ఈ.డి.ఎస్. సి.కార్పొరేషన్ అధికారి అబ్దుల్ ఖలీల్ఒక ప్రకటనలో తెలిపారు. డిపార్ట్మెంట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ తెలంగాణ వారుసర్దార్ పటేల్ కాలేజీ సికింద్రాబాద్లోజాబ్ మేళానిర్వహిస్తారనితెలిపారు. ఎలిజిబులిటీ ఇంజనీరింగ్, నాన్ ఇంజనీరింగ్, ఫార్మసీ, టెక్నికల్ వారు ,ఇట్టి అవకాశాన్నినిరుద్యోగులుసద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## యువజన కాంగ్రెస్ అధ్యక్షుడకి ఘన సన్మానం

**వెల్దండ, డిసెంబరు9 ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రానికి చెందిన మట్ట భరత్‌గౌడ్ ఇటీవల మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా హైదరాబాద్ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి నివాసంలో సోమవారం భరత్‌గౌడును ఎమ్మెల్యేను శాలువాలతో సన్మానించారు. అదేవిధంగా పిసిబిమెంబర్ బాలాజీసింగ్ శాలువాలతో సన్మానించి అభినందించారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని వారు సూచించారు. కార్యక్రమంలో సతీష్, ఆనంద్, దినేష్, అజార్, మహేష్, ఎండి.దస్తగిరి, పుట్ట శివ, భయ్యా సాయి, జీవన్, అఫ్రోజ్, అశోక్, శ్రీకాంత్, వెంకటేష్, సమీర్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## స్థల ఆక్రమణపై కలెక్టర్‌కు ఫిర్యాదు

**చిన్న చింతకుంట, డిసెంబరు9 ప్రభాతవార్త:** కౌకుంట్ల మండల పరిధిలోని తిరుమలాపూర్ గ్రామంలో సర్వేనెంబర్ 4 లోని క్రీడా ప్రాంగణం మరియు హిందూ స్మశానవాటిక స్థలాన్ని గ్రామానికి చెందిన సంఘాల నరేందర్ రెడ్డి ఆక్రమించుకున్నారని సోమవారం జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసినట్లు గ్రామస్తులు తెలిపారు. గతంలో స్థలాన్ని ఆక్రమించిన వ్యక్తి నీ పలుమార్లు విన్నవించిన పట్టించుకోలేదని దీంతో గతంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేసిన ఇప్పటివరకు అధికారులు పట్టించుకోలేదని గ్రామస్తులు తెలిపారు. జిల్లా కలెక్టర్ కు సర్వే నెంబర్ 4 స్థల ఆక్రమణపై విచారణ చేసి సర్వే నంబర్ నాలుగులో ఉన్న భూమిని సర్వే చేయించి తమకు న్యాయం చేయాలని గ్రామస్తులు కోరారు. ఈ స్థల ఆక్రమణపై జిల్లా ఆర్డీవో తోపాటు కౌకుంట్ల తహసిల్దార్‌కు ఫిర్యాదు చేసినట్లు గ్రామస్తులు తెలిపారు.

ధాన్యాన్ని పరిశీలిస్తున్న నాయకులు

## మార్మోగిన అయ్యప్ప నామస్మరణ

**బిజినేపల్లి, డిసెంబరు 9 ప్రభాతవార్త:** హరి హర సుతుడు అయ్యప్ప స్వామి విగ్రహ ఊరేగింపుతో మండల కేంద్రం భక్తి భావంతో ఓలలాడింది. శ్రీలక్ష్మీచెన్న కేశవస్వామి ఆంజనేయస్వామి దేవస్థానం నుండి అయ్యప్పస్వామి విగ్రహం, కలశం, ఆభరణాల ఊరేగింపు కార్యక్రమం ఆద్యంతం అయ్యప్పస్వామి నామస్మరణ, భక్తి గీతాల మధ్య భజనలతో, కోలాటాల ఆటల పాటలతో కొనసాగింది. ప్రత్యే కంగ అలంకరించిన వాహనంపై స్వామివారిని గ్రామంలోని పురవీధుల గుండా అయ్యప్ప స్వాములు ఊరేగించారు. ఆనందగిరి కొంపై వెలసిన అయ్యప్పస్వామి ఆలయానికి స్వామి విగ్రహంతో పాటు నగలను తీసు కెళ్లారు. అయ్యప్పస్వామి ఏకశిలా పదునెట్టబడి మహాపడి పూజ మహోత్సవం భక్తిశ్రద్ధల మధ్య కొనసాగింది. ఉదయం 10గం.లకు 108 కలశాలతో అయ్యప్పస్వామికి అభిషేకం నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో హాజరై పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

